

వ్యర్థాల నిర్వహణపై సూచనలు

ప్రజాశక్తి-నెల్లూరు :పట్టణ, పురపాలక సంఘాల పరిధిలో సేకరించిన వ్యర్థాల నిర్వహణను సమర్ధవంతంగా అమలు చేసి, వ్యర్థాల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ లకు తరలించేలా చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ సూచించారు. ఒంగోలు, కావలి, కందుకూరు, బుచ్చిరెడ్డిపాలెం, అల్లూరు, ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్లతో కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ సమావేశమై వ్యర్థాల నిర్వహణపై ప్రధాన అంశాలను చర్చించారు. నగరపాలక సంస్థ పరిధిలో రోజువారీ జరిగే వ్యర్థాల ఉత్పత్తి, సేకరణ విధానం గురించి వివరించారు. ప్రస్తుతమున్న విధానంలో తడి, పొడి, హానికరమైన వ్యర్థాలను విడివిడిగా సేకరించడం, వాటిని డంప్ యార్డ్‌కు తరలించే ప్రక్రియను వివరించారు.

మాట్లాడుతున్న కమిషనర్ సూర్యతేజ

బండెడు కష్టం.. జానెడు జీతం..!

ప్రభుత్వం అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికుల పట్ల సవతి ప్రేమ ప్రదర్శిస్తోంది. ఎన్నికలకు ముందు ప్రతిపక్షంలోని టిడిపి, జనసేన పార్టీలు కార్మికులకు హామీలు కురిపించాయి. ప్రభుత్వాలు ఉద్యోగుల విరమణ తరువాత కొత్తగా పోస్టింగ్‌లు ఇవ్వడం మానేశాయి. అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికుల పేరుతో వెట్టి చాకిరీ చేయించుకుంటూ అతితక్కువ జీతాలు ఇస్తున్నాయి. తమను పర్మినెంట్ చేయాలని ఎన్నో ఏళ్లుగా ఆందోళన నిర్వహిస్తున్నారు. డిగ్రీలు, పీజీలు పూర్తి చేసి, కుటుంబ అవ సరాల కోసం కష్టపడి పనిచేస్తున్నారు. వైసిపి ప్రభుత్వంలో అప్కాస్ పేరుతో కార్పొరేషన్ ఏర్పాటు చేసి, జానెడు జీతంతో సర్దుబాటు చేస్తున్నారు. ఇప్పుడు కార్పొరేషన్‌ను తొలగించి పాత పద్ధతిలోనే ఏజెన్సీల ద్వార వేతనాలు ఇవ్వడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. జిల్లాలో సుమారు రెండు వేల మంది కార్పొరేషన్ నుంచి జీతాలు తీసు కుంటున్నారు. ప్రభుత్వ నిర్ణయంతో తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి..

- కార్మికులపై ప్రభుత్వ సవతి ప్రేమ
- ఆప్కాస్ రద్దుకు ప్రయత్నాలు
- రెండు వేల మందికి అన్యాయం

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి

ప్రభుత్వాలు కార్మికులు చేత వెట్టి చాకిరీ చేయించుకుంటున్నాయి. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ఎప్పుడో మరిచిపోయింది. కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా, ఖాళీ అయిన ఉద్యోగాలు భర్తీ చేయడం లేదు. ఈ పనిని అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల పేరుతో భర్తీ చేసి చేయిస్తున్నారు. డిగ్రీలు, పిజీలు చదివి ఏ ఉద్యోగాలు రాక అతి తక్కువ జీతాలకు ఎందరో యువకులు వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్నారు. మున్సిపాలిటీల్లో పారిశుధ్య కార్మికులు తెల్లవారు జాము నుంచి రాత్రి పొద్దుపోయే వరకు మల. మూత్రాలు తొలగించడం, చెత్తతీయడం, ఏ పని ఉంటే ఆపని చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఎనిమిది గంటలు పని ఉన్నా కాంట్రాక్ట్ ,అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు పది, పన్నెండు గంటలు పనిచేయిస్తున్నారు. గతంలో ఈ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ప్రవేటు ఏజెన్సీల ద్వార నిర్వహించేవారు. జీతాలు వారికి ఇస్తే, వారు కార్మికులకు చెల్లించే పరిస్థితులుండేవి. ఇందుకోసం జీతంలో ఒక్క శాతం ఏజెన్సీ తీసుకుటుంది.కార్మికులు ఇఎస్ఐ, పిఎఫ్, జిఎస్‌టిలు ఏజెన్సీలు చెల్లించాలి. గతంలో ఏజెన్సీల చెల్లించకుండా దోపిడీ చేశాయి. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక, అప్కాస్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారు. ఏజెన్సీలను తొలగించి అందరినీ దీని కింద చేర్చారు. జిల్లా వ్యాపితంగా వివిధ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులు సుమారు రెండు వేల మందిని ఆప్కాస్ కింద చేర్చారు. నాలుగు శ్లాబ్‌ల కింద జీతాలు చెల్లిస్తున్నారు. రూ. 12,000, రూ.15,000, రూ.18,500, రూ. 21,500 జీతాలు ఇస్తున్నారు. ప్రతి నెలా కాకుండా ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేసిన సమయంలో మాత్రమే జీతాలు చెల్లిస్తున్నారు. ఇప్పుడు ఈ విధానానికి స్వస్తి చెప్పి పాత పద్ధతిలోనే ఏజెన్సీలకు కాంట్రాక్ట్ ఇచ్చేలా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది..

బండెడు కష్టం..జానెడు జీతం..!

కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు తమను పర్మినెంట్ చేయాలని ఎన్నో ఏళ్లుగా ఆందోళన నిర్వహిస్తున్నారు. దీనిని పక్కన పెట్టి అసలకే మోసం చేసేలా ప్రభుత్వం వ్యవహరిస్తుంది. కార్మికులకు కనీస వేతనం రావడం లేదు. కనీసం రూ.27 వేలు

నిరసన తెలుపుతున్న పారిశుధ్య కార్మికులు (ఫైల్)

ఇవ్వాలని ప్రభుత్వ సిఫార్సు ఉంది. దీనిని అమలు చేయమని మాత్రమే కార్మికులు అడుగుతున్నారు. నెల్లూరు నగరంతోపాటు, ఆత్మకూరు, కావలి, కందుకూరుతోపాటు అనేక మున్సిపాలిటీల్లో పారిశుధ్య కార్మికులు తెల్లవారు జామున 4 గంటలకే విధుల్లో కనిపిస్తున్నారు. వీధులు చిమ్మడం, డ్రెయినేజీ పూడికలు తీయడం, ఇలా అన్ని పనుల్లో ఉంటున్నారు. వీరికి కనీస జీతం కూడా అందడం లేదు. పనిచేస్తూ అప్పులు తెచ్చుకొని, వడ్డీలు కడుతూ కుటుంబాలను షోషించుకుంటున్నారు. ఇటీవల కాలంలో నిత్యావసర ధరలు భారీగా పెరిగిపోయాయి. విద్యా, వైద్యం ఖరీదైంది. శారీరక కష్టం పడుతోన్న కార్మికులకు కనీస జీతాలు ఇవ్వడానికి ప్రభుత్వాలు చేతులు రావడం లేదు. ఇదే కాకుండా దానిని అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల్లో అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులున్నారు. వీరి పరిస్థితి అలానే ఉంది. అప్కాస్ కార్పొరేషన్ ద్వారానైనా పూర్తి జీతం చేతికొచ్చి, పిఎఫ్, ఇఎస్ఐ, జిఎస్‌టి చెల్లిస్తోన్న సమయంలో ప్రభుత్వం ఏజెన్సీలకు లింకుపెట్టడాన్ని కార్మికులు తీవ్రంగా వ్యతి రేకిస్తున్నారు. జిల్లా వ్యాపితంగా కార్మికులు ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం తమ న్యాయమైన కోర్కెలు తీర్చాలని కోరు తున్నారు.ప్రభుత్వం ఏలాంటి నిర్ణయమూ తీసుకుంటుందో చూడాలి.

వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలి

రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి - రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి-నెల్లూరు

పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించాలని పలు రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. మంగళవారం నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో రాజకీయపార్టీలు, ప్రజా సంఘాలు సంయుక్తంగా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాయి. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ నెల్లూరు, కడప, చిత్తూరు, ప్రకాశం, కర్నూలు జిల్లాల పరిధిలోని కొండల మధ్య ఉన్న ఖాళీ స్థలంలో ఆనకట్ట నిర్మాణం చేసి ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని శాసనసభ్యులు పూల సుబ్బయ్య అసెంబ్లీలో ప్రతిదన చేశారన్నారు. ఆ ప్రాజెక్టు నిర్మాణం వల్ల ప్రకాశం జిల్లాలో కరవు ప్రాంతాలకు సాగు, తాగు నీరు, జిల్లాలో బాగా వెనకపడ్డ ఉదయగిరి ప్రాంతం, కడప జిల్లా బద్వేల్ ప్రాంతంలోని మొత్తం 30 మండలాలలోని 15 లక్షల మందికి తాగునీరు, మొత్తం 459,000 ఎకరాలకు సాగు నీరు ఇచ్చే ఉద్దేశ్యంతో శ్రీశైలం డ్యామ్ వెనక వైపు నుంచి కష్ణా నీటిని ఇవ్వటానికి ఈ ప్రాజెక్టు ఉపయోగ పడుతుందని ఆలోచన చేశారన్నారు. మార్కాపురం, యర్రగొండపాలెం నుంచి పలుసార్లు శాసనసభ్యునిగా గెలిచిన పూల సుబ్బయ్య అసెంబ్లీలో చేసిన ప్రతిపాదన మేరకు చర్చలు నిర్వహించి 1983లో అప్పటి సిఎం ఎన్‌టి రామా రావు ఆ ప్రాజెక్టుకు "పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు" అని నామకరణం చేశారని గుర్తు చేశారు. ఆ నిర్మాణ పనులు ప్రారంభిం

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

చేందుకు ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, ఆ కమిటీ ప్రాజెక్టు నిర్మాణానికి 9600 కోట్లు ఖర్చు అవుతుందని పేర్కొన్నారు. అయితే పనులు ప్రారం భించేందుకు విషయంలో జాప్య ఏర్పడటం కారణంగా నేటికీ ఈ ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి కాలేద న్నారు. వ్యవసాయం చేసేం దుకు సరిపడా నీరు లేకపోవడం ఈ ప్రాంత ప్రజలు ఇతర ప్రాంతాలకు జీవనోపాధి నిమిత్తం వలస పోతున్నార న్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి కావాలంటే ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఈ సమస్యపై స్పందించి ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు ఒక నిర్దిష్టమైన ప్రణాళికను రూపొం దించుకొని ఆదిశగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. వెలుగొండ ప్రాజెక్టు సాధన సమితి నాయకులు మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణానికి 1996 మార్చి 5 న అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబా బునాయుడు మొదటిసారి మార్కా పురానికి 15 కి.మీ దూరంలో వున్న గొట్టిపడియ దగ్గర శంకుస్థాపన చేశారన్నారు. ప్రాజె క్టును 5 ఏళ్లలో పూర్తి చేయాలనే లక్ష్యం నిర్ణయిం చినప్పటికీ 2000 మే చివరి వరకు అనుమతులు రాలేదన్నారు. 2001లో సాంకేతిక సలహా కమిటీ వేశారు. కమిటీ రిపోర్టు ఇచ్చిన తర్వాత ఒక స్విట్జర్లాండ్ కంపెనీకి 2.5 కోట్ల బడ్జెట్తో పూర్తి ప్రాజెక్టు నమూనాను తయారు చెయ్యమని కాంట్రాక్ట్ ఇచ్చారే కాని పనులు ప్రారంభానికి నోచుకోలేదన్నారు. 2004 టిడిపి ఎన్నికల్లో ఓడిపోగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2004 అక్టోబరు 27న మళ్లీ అదే గొట్టిపడియ దగ్గర వై.యస్. రాజశేఖరరెడ్డి శంకుస్థాపన చేసి నిధులు విడుదల చేశారు. 1996లో 980 కోట్ల అంచనాగా ఉన్న ప్రాజెక్టు విలువ 2005 నాటికి 5,500 కోట్లకు చేరు కుంద న్నారు. ప్రభుత్వం స్పందించి వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. అజయ్‌కుమార్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జొన్నలగడ్డ వెంకమరాజు, ఎం. పుల్లయ్య, ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి.శివకుమారి,షేక్ మస్తాన్‌బీ, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి జి.శేషయ్య, సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, మాదాల వెంకటేశ్వర్లు, జి.నాగేశ్వరరావు, షేక్ రెహెనాబేగం, ఎం.మెహన్‌రావు, గోగుల శ్రీనివాసులు పాల్గొన్నారు.

మహ్మదాపురం హైస్కూల్‌ను

మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్దాలి : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు : మహ్మదాపురం హైస్కూల్‌ను మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్దేందుకు కషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ తెలిపారు. మంగళవారం పొదలకూరు మండలం, మహ్మదాపురం గ్రామంలో దొడ్ల శేషారెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్)లో భాగంగా నిర్మించిన దొడ్ల శంకరమ్మ హాస్టల్ బ్లాక్‌ను కలెక్టర్ సమక్షంలో ప్రభుత్వానికి అప్పగించారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్య, వైద్యరంగాల్లో దొడ్ల కుటుంబం సేవలను కొనియాడారు. జిల్లాలోనే ఒక ఆదర్శ పాఠశాలగా మార్చేందుకు అందరూ సహకరించాలన్నారు.దొడ్ల డెయిరీ చైర్మన్ దొడ్ల శేషారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఏదైనా చేయాలనే తపన వున్న కలెక్టర్ జిల్లాకు రావడం మన అదష్టంగా చెప్పారు. తొలుత పాఠశాలకు విచ్చేసిన కలెక్టర్‌కు దొడ్ల కుటుంబసభ్యులు, స్థానికులు ఘనస్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ హాస్టల్ గదులను, పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించారు. హాస్టల్ బిల్డింగ్ నిర్మాణదాతలు, దొడ్ల డెయిరీ చైర్మన్ దొడ్ల శేషారెడ్డి, దొడ్ల డెయిరీ ఎండి దొడ్ల సునీల్‌రెడ్డి, దొడ్ల సుబ్బారెడ్డి, జిల్లా బిసి, ఎస్‌సి సంక్షేమ శాఖ అధికారులు వెంకటసుబ్బమ్మ, శోభారాణి, గోపాల్‌రెడ్డి ఉన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్

రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరు మండల పరిషత్ కార్యాలయంలో సబ్సిడీ రుణాలు పొందేందుకు మంగళవారం ఏర్పాటు చేసిన ఇంటూర్వ్యులకు 95 మంది అభ్యర్థులు హాజరై నట్లు ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావు తెలిపారు. బిసి కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు పొందేందుకు మండలంలో 175 మంది దరఖాస్తు చేసుకోగా 95 మంది హాజ రయ్యారు. 1,50,000 నుంచి 3 లక్షల వరకు సబ్సిడీపై రుణాలు పొందేందుకు హాజరైన వారి దరఖాస్తులు పరిశీలించి జిల్లా కేంద్రానికి పంపనున్నట్లు ఎంపిడిఒ తెలిపారు.

ఇంటూర్వ్యులు చేస్తున్న దృశ్యం

అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ

ప్రజాశక్తి -గుడ్లూరు :గుడ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఇఒ గోవర్ధన్ ఐసిడిఎస్ అధికారుల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలకి గత ఆరు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు మంగళవారం ముగిశాయి. చిన్నారులకు సులభమైన పద్ధతుల్లో చదువు చెప్పేందుకు మౌలిక విషయాలు అర్థమయ్యే విధంగా తెలియజేసేందుకు ఈ శిక్షణ తరగతులు ఉపయోగప డతాయని ఎంఇఒ తెలిపారు.శిక్షణ తరగతులు విజ యవంతంగా నిర్వహించడానికి మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు అందరూ సకాలంలో హాజరవ్వడంపై వారిని అభి నందించారు రామ్మోహన్‌రావు, డిఆర్‌పిలు అలంకారం విజయ కుమార్ తిరుమలశెట్టి చంద్రశేఖర్ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కామేశ్వరి తదితరులు ఉన్నారు.

మోడల్ స్కూల్లో ప్రవేశానికి

దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-కందుకూరు : మండల పరిధిలోని జి. మేకపాడు మోడల్ స్కూల్లో 6వ తరగతి ప్రవేశానికి అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసు కోవాలని ప్రిన్సిపాల్ యు దాసు తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి విద్యార్థులను ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపికే చేయునున్నట్లు తెలిపారు. దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేయకోవాలన్నారు. 2013 సెప్టెంబర్ 1 నుంచి 2015 ఆగష్టు 31 మధ్య జన్మించిన ఓసీ, బిసి విద్యార్థులు, 2011 సెప్టెంబర్ 1 నుంచి 2015 ఆగష్టు 31 మధ్య జన్మించిన ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులు ఇందుకు అర్హులని తెలిపారు..ఎస్సీ, ఒసి,బిసిలు రూ 150 ,ఎస్టీలు రూ 75 అన్‌లైన్‌లో చేలించాలన్నారు. ఈ నెల 24 నుంచి మార్చి 31వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవడానికి ఆవకాశం ఉందన్నారు. ప్రవేశ పరిక్ష స్థానిక మోడల్ స్కూల్లో ఏప్రిల్ 20న ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

నేడు 'బుర్రా' రాక

ప్రజాశక్తి - లింగసముద్రం : మహాశివరాత్రిని పురస్కరించుకుని కందుకూరు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ 12 గంటల 30 నిమిషాలకు లింగసముద్రంలోని కోటయ్య స్వామిని దర్శించుకుంటారని వైసిపి మండల కన్వీనర్ నోటి వెంకటేశ్వర రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు మధ్యాహ్నం ఒంటి గంటకి మొగిలిచర్ల లోని దత్తాత్రేయ స్వామిని దర్శించుకుంటారన్నారు. మండలంలోని సర్పంచులు, ప్రజా ప్రతినిధులు,వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

టిబి నివారణకు సూచనలు

గుడ్లూరు రూరల్ :టిబి విముక్త పంచాయతీల కింద గుడ్లూరు మండలంలో ఏలూరు పాడు ఎంపికైంది. టిబి టీమ్ బృందం మంగళ వారం ఏలూరుపాడు పంచాయతీలో పర్యటిం చింది. వైద్యాధికారి డాక్టర్ ఎల్ సాయి ప్రియాంక మాట్లాడారు. కార్యక్రమంలో కావలి టిబి అధికారులు ఆసిం, వప్రసాద్, సెక్రటరీ - శ్రీనివాసులు, భాస్కరరావు, శ్రావణి, కుమారి పాల్గొన్నారు.

'ప్రియదర్శిని'పై కలెక్టర్ ఆరా..!

ప్రియదర్శిని ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు సోమవారం రాత్రి ఆందోళన విరమించారు. పోలీసులు, యాజమాన్యం, విద్యార్థులతో పలుమార్లు చర్చలు జరిపారు. వారం రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని, విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడుతామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. వివాదం ముదరడంతో రెండు రోజులు కాలేజీకు సెలవు ప్రకటించారు. తమ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారడంతో విద్యార్థులు యాజమాన్యంతో తాడో పేడో తేల్చుకోడానికి సిద్ధమైనట్లు తెలిసింది. ఇప్పటికే జెఎన్‌టియు అధికారులు కాలేజీను సీజ్ చేశారు. వెనుక దొడ్డిదారిలో తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ విషయమై కలెక్టర్ ఒ. ఆనంద్ ఆరా తీశారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన విషయం కావడంతో ఏం జరుగుతుంది. ఏం చేయాలనే విషయమై అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. యాజమాన్యం మాత్రం రాజకీయ పలుకుబడితో విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది.

- రెండు రోజులు సెలవులు
- పరిష్కరిస్తామని యాజమాన్యం హామీ
- ఆందోళన విరమించిన విద్యార్థులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు నగరంలోని కనుపర్తిపాడు ప్రియదర్శినీ కాలేజీ విద్యార్థులు చేపట్టిన ఆందోళన సోమవారం రాత్రి విరమించారు. ఎన్నో రోజులుగా అనేక ఇబ్బందులు పడుతోన్న విద్యార్థులు సోమవారం ఒక్కసారిగా ఆందోళనకు సిద్ధమయ్యారు. ప్రధానంగా విద్యార్థులు ఈ ఆందోళనలో ముందు నిలిచారు. ప్రధానంగా విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. మొదటి సంవత్సరం కేవలం 11 మంది విద్యార్థులే ఉండడం ఇక్కడ పరిస్థితి తెలియజేస్తుంది. ఒక్క బ్రాంచ్‌లో కేవలం ఒక్క విద్యార్థి మాత్రమే ఉన్నారని సమాచారం. హాస్టల్‌లో విద్యార్థులు ఉన్న ప్రాంతాల్లో పాములు సంచరించడం, నీరు లేకపోవడం, అపరిశుభ్రతతోపాటు మంచి ప్యాకల్టీస్ లేకపోవడంతో విద్యార్థులు ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. సోమవారం మధ్యాహ్నం 4 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఆందోళన కొనసాగించారు. చిమ్మ చీకట్లో, దోమలు కుడుతున్నా, విద్యార్థిని , విద్యార్థులు తమకు న్యాయం కావాలని భీష్మించారు.ప్రధానంగా విద్యార్థినులు ఆందోళనకు నాయకత్వం వహించారు. పోలీసులు పలుమార్లు వచ్చి చర్చలు జరిపారు. యాజమాన్యం, విద్యార్థులతో పలుమార్లు మాట్లాడిన తరువాత ఒక నిర్ణయానికి వచ్చారు. వారం రోజుల్లో సమస్యల పరిష్కారం చూస్తామని, అప్పటి వరకు ఆందోళన నిలుపుదల చేయాలని కోరారు. అప్పటిలోపు విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడతామని, యాజమాన్యం చెప్పినట్లు తెలిసింది. తమ సమస్యలు పరిష్కారం

ప్రియదర్శినీ కాలేజీ వద్ద సోమవారం రాత్రి విద్యార్థులు ఆందోళన నిర్వహిస్తున్న దృశ్యం (ఫైల్)

కాకపోతే నిరవధిక ఆందోళనకు దిగుతామని విద్యార్థులు హెచ్చరికలు జారీ చేసినట్లు సమాచారం. ప్రియదర్శినీ కాలేజీ వ్యవహారంపై కలెక్టర్ ఒ. ఆనంద్ ఆరా తీశారు, ఏం జరిగింది. విద్యార్థులు ఎందుకు ఆందోళన చేస్తున్నారు., ఏం చేయాలని అనే విషయాలపై అధికారులతో చర్చించినట్లు తెలసింది. సమస్యల పరిష్కారం కోసం ఏం చేయాలో చూడాలని అధికారులు ఆదేశించినట్లు సమాచారం.

నెల్లూరు నగర అభివృద్ధికి

ప్రణాళికాబద్ధమైన బడ్జెట్ రూపకల్పన

ప్రజాశక్తి-నెల్లూరు

:నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజనుల్లో అభివద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా నిర్వహించేలా నూతన బడ్జెట్ ను రూపొందించేందుకు కషి చేస్తున్నామని కార్పొరేషన్ మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్ పేర్కొన్నారు. నగర పాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులతో బడ్జెట్ రూపకల్పన సమావేశాన్ని మేయర్ చాంబర్లో మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను నగరపాలక సంస్థకు బడ్జెట్ కేటాయింపులో భాగంగా అన్ని విభాగాల అధికారుల సలహాలు, సూచనలు తీసుకొని తుది మెరుగులు దిద్దుతున్నామని తెలిపారు.నగర వ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనకు నూతన బడ్జెట్ లో ప్రాధాన్యత కల్పించనున్నామని తెలిపారు.ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నగర పాలక సంస్థ బడ్జెట్ కేటాయింపులు చేపట్టామని, సంక్షేమంతో పాటు అన్ని రంగాల్లో అభివద్ధిని చూపేందుకు ప్రణాళికాబద్ధంగా బడ్జెట్ ను రూపొందించనున్నామని మేయర్ ప్రకటించారు. విభాగాల వారీగా రూపొం దించిన బడ్జెట్లో నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజనులకు సమాన ప్రాధాన్యం కల్పిస్తూ కేటాయింపులు జరపనున్నామని, అందరికీ ఆమోదయోగ్యమైన బడ్జెట్ ను ప్రతిష్టాత్మకంగా రూపొందించి, అమలు చేస్తామని మేయర్ వెల్లడించారు. నగరపాలక సంస్థ అధికారులు ఉన్నారు.

మాట్లాడుతున్న మేయర్ పి స్రవంతి

పేద మహిళలకు చేయూత

ప్రజాశక్తి-కందుకూరు : చేయి చేయి కలుపుదాం.. ఆపదలో ఉన్న వారిని ఆదుకుందాం అనే నినాదంతో .. నిరుపేదలకి అండగా ఆర్థిక చేయూత అందిస్తూ వారిలో బతుకు పై మనోధైర్యాన్ని ఇస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం ప్రకాశం జిల్లా వాసవి సేవాదళ్ ఆధ్వర్యంలో పడమరమంగలి పాలెంలో నివాసం వుంటున్న భర్త లేని నిరుపేద దివ్యాంగురాలైన మహిళకు బియ్యం, నిత్యావసర సరుకులను, పాపకు నూతన వస్త్రములు,కొద్దిగా నగదు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, ప్రకాశం జిల్లా వాసవి సేవాదళ్ ఉపాధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు మాట్లాడుతూ ఆ దివ్యాంగురాలు పేదరికంతో చాలా ఇబ్బంది పడుతుందని తమ దష్టికి తీసుకురావడంతో ఆ కుటుంబ పరిస్థితిని పరిశీలించి కొంతమంది నగర ఆర్యవైశ్యుల సహకారంతో ఆమెకు ఆర్థికచేయూత, నిత్యావసర సరుకులు అందించారన్నారు. పేదలకు సహాయం చేస్తే మంచిదని బావిచి కార్యక్రం చేశామన్నారు. రెడ్ క్రాస్ కందుకూరు చైర్మన్ చన్నా రామాంజనేయులు, గుర్రం చిన్న అల్లూరయ్య, కోట వెంకటేశ్వర్లు, ప్రజాశక్తి విలేకరి నాదెళ్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

నిరుపేద మహిళకు నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

విద్యుత్ వెలుగుల్లో దత్తాత్రేయ స్వామి ఆలయం

నేడు మహాశివరాత్రి -దర్శనానికి పటిష్ట ఏర్పాట్లు

ప్రజాశక్తి లింగసముద్రం :మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మొగిలిచర్ల దత్తాత్రేయ స్వామి దేవాలయం విద్యుత్ కాంతులతో ముస్తాబైంది. బుధవారం స్వామివారి దర్శనానికి నెల్లూరు,ప్రకాశం జిల్లాలతో పాటు ఇతర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు. దీంతో ఆలయ వ్యవ స్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ ముందుగానే భక్తులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఏర్పాట్లను చేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు దేవస్థానం దగ్గర ఏర్పాటు చేస్తున్నారు.కందుకూరు డిఎస్‌పి మొగిలిచర్ల దత్తాత్రేయ స్వామి దేవాలయాన్ని పరిశీలించారు. అక్కడ తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎలాంటి అవాంఛనీయ జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఆయన వివరించారు.

విద్యుత్ కాంతుల్లో దత్తాత్రేయ స్వామి ఆలయం

ప్రత్యేక బస్సులు ఏర్పాటు

ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం కందుకూరు, కావలి ఆర్‌టిసి డిపోల నుంచి ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ధర్మకర్త తెలిపారు.

ప్రయివేటు ఏజెన్సీలకు అప్పగించడం సరికాదు

ప్రజాశక్తి-నెల్లూరు :ఆప్కాస్ విధానం రద్దు చేసి మున్సిపల్ కార్మికులు చేస్తున్న పనిని ప్రేవేటు ఏజెన్సీలకు అప్పగించాలన్న మంత్రి వర్గ ఆలోచన విధానాన్ని తక్షణమే ఉపసంహరిం చుకోవాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటి డిమాండ్ చేసింది. మంగళవారం నగరంలోని తడికల బజార్ సెంటర్‌లో 5,6,7 డివిజన్లలోని పారిశుధ్య కార్మికులు ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టారు. సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ తమ న్యాయమైన సమస్య పరిష్కారం కోసం మునిసిపల్ కార్మికులు చేస్తున్న పోరాటానికి నగర ప్రజలందరూ మద్దతుని సహకారాన్ని అందించాలని పిలుపు నిచ్చారు. మున్సిపల్ కార్మికులు అనేక ఏళ్లుగా ప్రభుత్వం తమకు ఎప్పటికైనా ఉద్యోగభద్రత కల్పిస్తుందన్న గట్టి నమ్మకంతో రాష్ట్రంలో కాని, జిల్లాల్లోకాని కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తు న్నారన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు వేస్తున్న హామీలను నమ్మి ప్రజారోగ్య పరిరక్షణకు తమ ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి పనిచేస్తుంటే ఆ నమ్మకాన్ని వమ్ము చేసే విధంగా మంత్రి వర్గం ఆలోచనలు చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే సీనియారిటీ ప్రకారం కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.

ధర్నా చేస్తున్న కార్మికులు

మహాశివరాత్రి శుభాకాంక్షలు : ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు నియోజకవర్గ ప్రజలకు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ శివరాత్రి పర్వదినాన్ని ప్రజలంతా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఎంఎల్ఎ ఆకాంక్షించారు.

ఇంటూరి నాగేశ్వరరావు , ఎంఎల్ఎ

కాలనీల్లో కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి-నెల్లూరు :నగరపాలక సంస్థ పరిధిలో సేకరించిన వ్యర్థాలను డంపింగ్ యార్డులకు తరలించే వాహనాల ట్రిప్పుల సంఖ్యను మరింతగా పెంచాలని కమిషనర్ సూర్య తేజ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 9వ డివిజన్ బంగ్లా తోట, యనమల పాలెం, ఎఫ్సీఐ కాలనీ, నజీర్ తోట తదితర ప్రాంతాలలో కమిషనర్ మంగళవారం పర్యటించారు. డివిజన్ పరిధిలోని అన్ని ప్రజాపార్కులలో ఎన్ క్యాప్ పథకం కింద అవసరమైన అన్ని మౌలిక వసతులు, చిన్నపిల్లల క్రీడా పరికరాలు, వ్యాయామ పరికరాలు, వాకింగ్ ట్రాక్ తదితర సౌకర్యాలను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్మోహన్ రావు, డిప్యూటీ కమిషనర్ చే న్నుడు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, వెటర్నరీ డాక్టర్ మదన్మోహన్,ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్,ఈ.ఈ. శ్రీనివాసరావు,డి. ఈ.ఈ. రఘురాం, ముజాహిద్దీన్, రెవెన్యూ ఆఫీసర్ ఇనాయతుల్లా, ఏ.సి.పి. ప్రకాష్, ప్రజా ప్రతినిధులు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

సోలార్ వెండర్స్‌కు సూచనలు

ప్రజాశక్తి-నెల్లూరు : విద్యుత్ భవన్‌లో సూపరింటెండింగ్ ఇంజినీర్ వి.విజయన్ జిల్లాలోని సోలార్ వెండర్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఇ మాట్లాడుతూ తొలుత విని యోగదారుడు వెండర్‌ను సెలెక్ట్ చేసుకుని, ఎన్నికల్లో వాట్ సోలార్ విద్యుత్ అవసరమో తెలియచేసి దాని ప్రకారం ఎంత ఖర్చవుతుందో తెలుసుకుని వెండర్ కు డబ్బులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. వెండర్‌కు చెల్లించే ప్రతి రూపాయికి వారి దగ్గర నుంచి బిల్లులు తీసుకోవాలని సూచించారు. జిల్లా సూర్యఘర్ సోలార్ నోడల్ ఆఫీసర్ శేషాద్రి బాల చంద్ర, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టౌన్ ఎం. శ్రీధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ అశోక్, సునీల్, కిరణ్ సోలార్ వెండర్స్ పవర్ ఆస్ట్రా టెక్నాలజీస్,గ్రీన్ ఎనర్జీ సోలార్ సిస్టం, ఎవర్ గ్రీన్ సోలార్ సిస్టం, పెటవాట్స్ సోలార్ సొల్యూషన్స్, అమర్నాథ్ ఎంటర్ప్రైజెస్, బిజెఆర్ సోలార్ ఎనర్జీ సిస్టమ్స్, ఆదిత్య ఎనర్జీ సోలార్, సౌత్ ర్న్ గ్లోబల్ ఎనర్జీ వారు పాల్గొన్నారు.

భూముల క్రమబద్ధీకరణకు చర్యలు

ప్రజాశక్తి -నెల్లూరు :రాష్ట్రంలో అభ్యంతరం లేని ప్రభుత్వ భూములలో ఇళ్లు నిర్మించుకున్న వారు క్రమబద్ధీకరణ చేసు కోవడానికి ముందుకు రావాలని జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ ఒక ప్రకటనలో కోరారు. నిరభ్యంతరకర భూములలో 2019 అక్టోబర్ 10 వ తేదీ కంటే ముందు భూమిని ఆక్రమించు కుని ఆర్ సి సి స్లాబ్ తో కానీ, రేకులతోగాని ఇల్లు నిర్మించుకుని నివాసం ఉండేవారు రేగులరైట్జ్ చేసుకో డానికి ఆధారాలతో దరఖాస్తు చేసు కోవాలని కోరారు. మీసేవ,గ్రామ, వార్డు సచివాలయం ద్వారా ఈ ఏడాది డిసెంబర్ 31 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. గుడిసెలు,తాటాకు పూరి ఇళ్లకు ఇది వర్తించదన్నారు.

జమ్మవరంలో రైతుల ఆవేదన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని జమ్మవరం గ్రామంలో నిన్నటి నుంచి సోమశిల జలాలను సైడ్ కాలువలు తీసి అక్రమంగా దిగువ ఉన్న రైతులకు నీటిని తరలింపు చేస్తున్నారని జమ్మవరం గ్రామరైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దిగువనున్న రైతులకు నీరు అవసరమైనప్పుడు సోమశిల నుంచి వచ్చే నీటి సరఫరాను పెంచి తర్వాత వదులుకోవాలని అలాకాకుండా ఇలా సైడ్ కాలంలో తీసి అధిక మొత్తంలో నీటిని చందలూరుపాడు గ్రామ రైతులకు మేలు చేకూరే విధంగా ఇంజనీరింగ్ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని, ఇలా చేయడం వల్ల తమకు ఇబ్బంది కలిగే అవకాశం ఉందన్నారు. ఈ విషయాన్ని గుర్తించి తమకు న్యాయం చేయాలని రైతులు మీడియా ముఖంగా వాపోయారు. సమావేశంలో ధర్మవరం టిడిపి నాయకులు పైడి శ్రీనివాసులు, మక్కిన వెంకటేశ్వర్లు, మక్కిన శ్రీహరి, చల్ల వెంకటేశ్వర్లు, మక్కిన చిన మస్తానయ్య, తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని సమావేశపు మందిరంలో ఎస్‌సి బిసి కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఎంపిడిఒ నాగేశ్వరప్రసాద్ పర్యవేక్షణలో మర్రిపాడు, నందిపాడు ఎపిజిబి పరిధిలో సబ్సిడీ రుణాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారిని మర్రిపాడు బ్యాంకు మేనేజర్ జనార్ధన్‌రావు నందిపాడు బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ రాజేశ్వరీ ఇంటర్వ్యూలు నిర్వహించారు. సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు తమ ఆధార్, గుర్తింపు పత్రాలతో హాజరయ్యారు.

శివాలయంలో నవగ్రహ ఆరాధన

ప్రజాశక్తి-బిట్రగుంట : మండలంలోని నాగులవరం గ్రామంలో ఉన్న గంగా పార్వతి సమేత శివాలయంలో శివరాత్రి ఉత్సవాల సందర్భంగా మంగళవారం పుణ్యవచనం నవగ్రహ ఆరాధనను నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్ణాహుతి హోమం ఉభయ కర్తలుగా మాజీ సోమశిల డైరెక్టర్ కండ్లగుంట.మధుబాబు నాయుడు - సౌజన్య, రుద్రాభిషేకం ఉత్సవమూర్తుల అభిషేకం ఉభయకర్తలుగా పరస.క్రాంతి కుమార్ - మాధవి స్వామి అమ్మవార్ల పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్ లు పద్మనాభం కృష్ణయ్య, రమేష్ రెడ్డి, సర్పంచ్ రామారావు, మాజీ నీటి సంఘం అధ్యక్షులు కంచర్ల.రమణయ్య, చెరువు అధ్యక్షుడు వేణు, గ్రామస్తులు శివస్వాములు, శ్రీహరినాయుడు, గ్రామ యువత, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవకుడు ఎంఎల్ఎ సురేష్

ప్రజాశక్తి-దుత్తలూరు: ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్‌పై అసత్య ప్రచారాలు చేయడం అత్యంత దుర్మార్గపు చర్య అని మండల మాజీ జెడ్‌పిటిసి చిరత్ల మల్లికార్జున పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి వచ్చిన నేత ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ అని తెలిపారు. ఉదయగిరి ప్రజల మెప్పిన ప్రజా సేవకుడు ఎంఎల్ఎ అని, ఆయనపై అసత్య ప్రచారాలు చేస్తే ప్రజలు తిరగబడతారని కొందరు తెలుసుకోవాలన్నారు. ప్రతిపక్షాల కుట్ర పన్ని పనిగట్టుకుని అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. రాజకీయ చైతన్యం కలిగిన ఉదయగిరి ప్రజలు తిరగబడి అసత్య ప్రచారాలు చేస్తున్న వారికి తొందరలోనే బుద్ధి చెబుతారన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మునుముందు జరిగితే ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

ప్రసాద్‌రెడ్డి ఎన్నిక

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : ఇందుకూరుపేట ఎక్సైజ్ సిఐగా విధులు నిర్వహిస్తున్న జి వి ప్రసాద్‌రెడ్డి జిల్లా సిఐ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఎక్సైజ్ శాఖ సిఐ ఎన్నికలలో ప్రసాద్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జెల్లి రమేష్, ఎస్ఐ అహమద్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : మండలంలోని మహిమలూరు గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు వి.దేవసేనమ్మ ప్రస్తుత రబీ 2024-25 సీజనుకు ఈ-పంట నమోదుకు మూడో తేదీగా నిర్ణయించినట్లుగా తెలిపారు. అందరూ మండలంలోని పంట వేసిన రైతులు తప్పనిసరిగా మార్చి మూడవ తేదీలోని పంటల నమోదు చేసుకుని ఈకెవైసి పూర్తి చేసుకోవాల్సిందిగా తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కిషోర్‌బాబు మాట్లాడుతూ 28వ తేదీ లోపు సొంత భూమి కలిగిన రైతులు ప్రతిష్టాత్మక విశిష్ట సంఖ్య కోసం నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం వివిధ రైతుల పొలంలను పొలాలను పరిశీలించారు. కార్యక్రమంలో విఎఎలు సి.హెచ్ కీర్తన, షేక్ కాజా నవాజ్, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : రబీ పంట నమోదు కోసం మార్చి 3వతేదీ వరకు గడువు పొడిగించినట్లు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, కావున ఇప్పటికే పంట నమోదు చేసుకొని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని పంట నమోదుతో పాటు ఈ-కెవైసి పూర్తి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి డి.రవికుమార్ తెలిపారు. మండలంలోని రామాపురం, తిమ్మారెడ్డిపల్లి గ్రామాలలో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రైతులకు జారీ చేస్తున్న విశిష్ట గుర్తింపు సంఖ్య ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

మహిళ ఆచూకీ లభ్యం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని పొనుగోడు గ్రామపంచాయతీలో సోమవారం రాత్రి మిస్ అయిన మహిళ ఆచూకీ లభ్యమైందని సంగం సర్కిల్ సిఐ వేమారెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అంతేకాకుండా గ్రామాల్లో ఎవరికి వారు సొంతంగా నేరాలను నిరోధించేందుకుగాను సిసి కెమెరాలు అమర్చుకోవాలని, ప్రజలకు ఏదైనా నేరాలకు సంబంధించిన సమాచారం ఉంటే తమకు గానీ స్థానిక ఎస్ఐకు గానీ కాల్ చేసి చెప్పాలని ప్రజలను కోరారు. అదేవిధంగా ఆన్‌లైన్ మోసాలను బ్యాంకులో డబ్బు వస్తుందని, ప్రధానమంత్రి బీమా డబ్బులు పడ్డాయని, లాటరీ తగిలిందని, ఫోన్‌కాల్ వస్తే సంబంధిత అధికారులకు ఆ లింకులను చూపించి వెరిఫికేషన్ చేయించుకోవాలని అంతేకాని, ఎలాంటి లింకులను, వదంతులను నమ్మవద్దని, అంతేకాకుండా నిన్న మిస్ అయిన మహిళలను ట్రేస్ చేసి పట్టుకున్నట్లు తెలియజేశారు.

ఎంఎల్ఎపై ఆరోపణలు సరికాదు..

ప్రజాశక్తి-ఉదయగిరి : ఎంఎల్ఎ కాకర్ల సురేష్‌పై నిరాధార ఆరోపణలు చేస్తే సహించమని మండల ఉపాధ్యక్షులు మత్త శాంతి, సర్పంచ్ సత్తెనపల్లె వరలక్ష్మి, శ్రీరాములు, నారాయణ రెడ్డి, వెంకటేష్, అల్లూరి జ్యోతి, ఐలయ్యలు విమర్శించారు. మంగళవారం స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఉచిత వైద్యం మహిళలకు యువతకు పలురకాలలో శిక్షణ ఇవ్వడంతోపాటు బడుగు బలహీనవర్గాలకు ఆర్థికసాయం అందజేసిన ఘనత ఎంఎల్ఎ కాకర్ల సురేష్‌దే అని అన్నారు. ప్రతిపక్ష నాయకులు ఎంఎల్ఎపై అవినీతి ఆరోపణ చేయడం కాదని హితవు పలికారు. టిడిపి సభ్యత్వ నమోదుకు రేషన్ బియ్యం అంటు కట్టడం సిగ్గుచేటు అన్నారు. స్వచ్ఛందంగా 100 రూపాయలతో ప్రజలందరూ టిడిపి సభ్యత్వం స్వీకరించారన్నారు. ఇప్పటికైనా ఎంఎల్ఎ కాకర్ల చేస్తున్న అభివృద్ధి సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా బిసిసెల్ ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మయ్య, నాయకులు అల్లూరి అంకయ్య, నారాయణ, మల్ల వెంకటేష్, రామయ్య, కాంతారావు గాజుల బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దుత్తలూరు: కొన్ని ఎలక్ట్రానిక్ మీడియా చానళ్లు, కొందరు ఇతర పార్టీ నాయకులు టిడిపి నాయకులపై బురద చల్లే విధంగా పనిగట్టుకుని లేని పోని ఆరోపణలు చేయడం మంచిది కాదని ఆటువంటి వారు ఇప్పటికైనా అలాంటి ఆరోపణలు చేయడం మానుకోవాలని మండల టిడిపి అధ్యక్షులు పెంట్లపాటి వెంకటరత్నం పేర్కొన్నారు. మంగళవారం దుత్తలూరు టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంఎల్ఎ కాకర్ల సురేష్‌పై జిల్లాలో వైసిపి వారు చేస్తున్న అసత్య ప్రచారాలు, అవినీతి ఆరోపణలు ఖండించారు. మాజీ ఎంపిపి శ్రీధర్ రవీంద్ర బాబు, మాజీ జెడ్‌పిటిసి చీదర్ల మల్లికార్జున, జనసేన మండల కన్వీనర్ దుంపలగడ్డ రవి, మండల బిజెపి కన్వీనర్ శింగరపు సుబ్బారెడ్డి, బిజెపి నాయకులు చండి హరిగోపాల్ రెడ్డి, మేకపాటి మాల్యాద్రి నాయుడు, వెంగళరావు, కాకర్ల మధుసూదన్ రెడ్డి, పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-దుత్తలూరు : ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతిలో చేరేందుకు ప్రవేశాలకు 25వ తేదీ నుండి మార్చి 31వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఎపి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ జె.సైమన్‌రాజు తెలిపారు. ఒసి, బిసిలు రూ.150, ఎస్‌సి ఎస్‌టి విద్యార్థులు రూ.75 దరఖాస్తు రుసుము చెల్లించాల్సి ఉంటుందని, ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 20వ తేదీన నిర్వహిస్తామన్నారు. ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ఆరో తరగతి పరీక్ష ఉంటుందని, తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో పరీక్ష ఉంటుందని, ఏప్రిల్ 27న మెరిట్ జాబితా విడుదల చేస్తామన్నారు. ప్రవేశ పరీక్ష 30న నిర్వహిస్తామని తెలిపారు.

చెరువులో వలలు తొలగించడం అన్యాయం

ర్యాలీ నిర్వహించి, ఆర్‌డిఒకు వినతి అందజేసిన మురగల్ల దళితులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలంలోని మురగల్ల పెద్ద చెరువులో వలలను తొలగించడం అన్యాయమని ఆ గ్రామ దళితులు వాపోయారు. ఈ మేరకు మంగళవారం ఆర్‌డిఒ పావనికి వినతిపత్రం అందజేశారు. ముందుగా మురగల్ల గ్రామ దళితులు సిపిఎం నాయకులతో కలిసి సిపిఎం కార్యాలయం నుండి ఆర్‌డిఒ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దళితులు 2021వ ఏడాది రిజిస్ట్రేషన్-86 నెంబర్‌తో ఎస్‌సి మత్స్యకార సొసైటీ సైతం రిజిస్ట్రేషన్ చేసుకున్నామన్నారు. చేపలు వదిలి నిర్వహణ కొనసాగిస్తున్నామని తెలిపారు. ఆనాటి నుండి గ్రామపెద్ద చెరువులో పంచాయతీకి ప్రతి ఏటా రూ.7వేలు చలానా రూపంలో లీజు చెల్లించి పెంచుకుంటూ ఉపాధి పొందుతున్నామన్నారు. చెరువు వద్ద చేపల పెంపకం కోసం చెరువు తూము వద్ద చేప పిల్లల బయటకు వెళ్లకుండా ప్లాస్టిక్ వలలు ఏర్పాటు చేసుకొని వాటిని సంరక్షించుకుంటూ ఉన్నామన్నారు. అయితే గ్రామ రైతులు ఆ వలలను తొలగించారని, దాంతో చేపలు కొట్టుకుని పోయి నష్టపోయామని వాపోయారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్‌రాజు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75యేళ్లు పూర్తయినప్పటికీ ప్రతి పాలకవర్గం దళితుల సేవకులమని పీడిత వర్గాల కోసం పనిచేసే వాళ్ళమని చెప్తూ ఉంటారని ప్రజలందరూ కూడా వింటున్నామన్నారు. అయితే ఆత్మకూరు మండలంలో మురగల్ల గ్రామంలో దళితులకు సహాయపడడం ఎందుకు నిరాకరించారో.. ఎవరు ఒత్తిళ్లకు లోనవుతున్నారో అర్థం కావడం లేదన్నారు. అధికారులు కూడా దళితుల పొట్టకొట్టడానికి సాహసం చేస్తున్నారన్నారు. దళితులు మత్స్యకార సొసైటీ ఏర్పాటు చేసుకొని గత నాలుగు సంవత్సరాల నుండి జీవనం సాగిస్తున్నారన్నారు. ఆ గ్రామంలో ఉన్న కొంతమంది పెత్తందారులు దళితుల జీవన విధానంలో మార్పును గమనించి వారి కడుపు కొట్టడానికి ముందుకొచ్చారన్నారు. ఆ ముందుకు వచ్చిన క్రమంలోనే అధికారులు వారికి అండదండలుగా ఉండడం జరుగుతోందన్నారు. మత్స్యకార శాఖ జెడి ఇటీవల చెరువు వద్దకు వచ్చారని తెలిపారు. సొసైటీ నిర్వాహకులు మహిళలు అధికారుల వద్ద మొరపెట్టుకున్నారన్నారు. పది రోజులు సమయం ఇవ్వాలని మత్స్యకార జెడిని కోరారన్నారు. ఉన్నట్టు ఉండి అర్ధరాత్రి సమయంలో ఎటువంటి సమాచారం తెలియపరచకుండా ఆ వలలను కోసివేసి చెరువు గట్టున పరవేశారన్నారు. ఇది అత్యంత దారుణమని పేదల జీవనాధారంపై దాడి చేయడం శోచనీయమన్నారు.

సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తున్న మురగల్ల దళితులు

అనంతరం మురగల్ల సొసైటీ ప్రెసిడెంట్ పెంచలయ్య మాట్లాడుతూ 2019లో మురగల్ల పెత్తందారులు ఎలాంటి అనుమతుల లేకుండా రూ.6 లక్షలకు పాట పాడారని, ఆ డబ్బును ఏమి చేశారని దళితులమైన తాము ప్రశ్నించామన్నారు. తమకు వాటా ఇవ్వాలని అడిగామని తెలిపారు. "మీకెందుకు ఇవ్వాలని, మీకు చెరువులో హక్కు లేదని" అన్నారన్నారు. ఈ విషయమై ఇరిగేషన్ డిపార్ట్మెంట్‌ను కోరితే వారు చెరువులో నీళ్ళకి మాత్రమే తమకు సంబంధం, చేపలకు సంబంధం లేదని ఇరిగేషన్ అధికారులు తెలిపారన్నారు. అప్పట్లో కూడా ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ధర్నాలు కూడా చేశామని, కలెక్టర్ వద్ద కూడా వెళ్లి వినతిపత్రం అందజేశామని తెలిపారు. దళితులకు న్యాయం చేయాలని కలెక్టర్ కూడా జెడికి లేఖ రాశారన్నారు. అప్పుడు జెడి సొసైటీ ఏర్పాటు చేసుకోమని తెలపడంతో 2021లో మత్స్యకార సొసైటీని ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. రిజిస్ట్రేషన్ అయిందని, అప్పటినుంచి ఇప్పటివరకు రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనసాగిస్తున్నామని తెలిపారు. 100 కుటుంబాలు చేపలు పెంచుకుంటూ నాలుగు సంవత్సరాల నుండి ఈ ప్రక్రియ కొనసాగిస్తున్నామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కూడా లేదన్నారు. గత 4 నెలలుగా వలలు తీయమని జెడి ఒత్తిడి చేస్తూ ఉన్నారని, అప్పులు తెచ్చి సొసైటీని నడుపుతున్నామని తెలిపారు. నష్టపోతామని వివరించినప్పటికీ ఇవాళ వలలు తీసి తమను నష్టపెట్టే విధంగా చేయడం దారుణమన్నారు. తమకు న్యాయం చేయాలని ఆర్‌డిఒను కోరినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సంధాని, ఆవాజ్ నాయకులు పి.ఎస్థాని, మురగల్ల దళితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు కళా ప్రదర్శనలు

ప్రజాశక్తి-సంగం

స్థానిక జెడిపి హైస్కూల్లో హెడ్‌మాస్టర్ బుజ్జయ్య ఆధ్వర్యంలో డ్రాయింగ్, క్రాఫ్ట్, ఒకేషనల్ ఉపాధ్యాయులకు కళా ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఎస్ఎ అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వెంకటసుబ్బయ్య, డిప్యూటీ డిఇఒ జానకిరామ్ పాల్గొని డ్రాయింగ్, క్రాఫ్ట్, ఒకేషనల్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి, విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిట్లను తిలకించారు. తయారీ తీరు గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తక్కువ బడ్జెట్ తో సమాజానికి ఉపయోగపడే విధంగా ఇటువంటి ప్రదర్శనలను విద్యార్థులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అదేవిధంగా పిఎం శ్రీ పథకంలో ఉన్న నిధులను అర్హత మీకు పూర్తిస్థాయిలోపల పాఠశాల అభివృద్ధికి ఉపయోగించాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులను మంచి ఉత్తీర్ణత సాధించే విధంగా తయారు చేయాలని తెలిపారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

27న వికలాంగులకు పరీక్షలు

ప్రజాశక్తి-కావలి

కావలి మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో 27వ తేదీ గురువారం మండల పరిధిలో ఉన్న వికలాంగులకు పరీక్షల నిర్వహించి, వారికి పరికరాలు అందజేసే నిమిత్తం జాతీయస్థాయి సిద్ధం చేయవలసిన క్యాంపును నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ సి.హెచ్. శ్రీదేవి ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి జిల్లా నుండి అసిస్టెంట్ డిజేబుల్ అధికారి పాల్గొని, వారి సిబ్బంది హాజరవుతారన్నారు. కావున మండల పరిధిలోని అన్ని పంచాయతీల్లో విభిన్న ప్రతిభావంతులైన అందరు వ్యక్తులు హాజరయ్యి టెస్టులు చేయించుకోవాలని తెలియజేశారు.

శాశ్వత నిర్మాణాలకు నిధులు కేటాయించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

ఆందోళన నిర్వహిస్తున్న నాయకులు

శాశ్వత కరువు నివారణ చర్యలో భాగంగా సీతారామసాగర్ పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి బడ్జెట్ కేటాయింపులో కూటమి ప్రభుత్వంలో ఆ నిర్మాణాలకు తగ్గట్టు నగదును కేటాయించాలని సీతారాంసాగర్ సాధన కమిటీ సభ్యులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక గండిపాలెం రోడ్డులో పట్టణ ప్రజలు కార్మికులతో సీతారాంసాగర్ సాధన సమితి నాయకులు కాకు వెంకటయ్య ఆందోళన చేపట్టి ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శాశ్వత నివారణ చర్యలో భాగంగా సీతారామసాగర్ పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ నిర్మాణాలు పూర్తితోనే ఈ ప్రాంత అభివృద్ధికి ఏకైక మార్గమన్నారు. ఉపాధి లేక వలసలకే పరిమితమైన మెట్టప్రాంత ప్రజలకు శాశ్వత పరిష్కారం తోనే సాగు, తాగునీరు పుష్కలంగా అంది దాంతో వలసలు నివారణ జరుగుతుందని ముఖ్యంగా యువతకు ఉపాధి దొరుకుతుందన్నారు. ప్రభుత్వాలు మారిన నాయకులు మారిన మెట్టప్రాంత తీరు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీతారామసాగర్ పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ పూర్తి కావాలంటే రూ.7వేల కోట్లు అవసరం అవుతుందన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రజాప్రతినిధులు జరిగే బడ్జెట్లో వెలగొండ ప్రాజెక్టులో అంతర్భాగమైన సీతారామసాగర్ పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ నిర్మాణం పూర్తయ్యేందుకు నిధులు కేటాయించేలా చూడాలన్నారు. మెట్టప్రాంత రైతాంగం యువత వలసలు నివారణ చేసేందుకు మెట్టప్రాంత ప్రజలకు శాశ్వత నివారణ చర్యలో భాగంగా తాగు, సాగునీరు ఈ ప్రాంతం వరప్రసాదమైన రెండు రిజర్వాయర్‌ను పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ ప్రజలు కార్మికులు పాల్గొన్నారు.

అటవీ ప్రాంతాల్లో ముమ్మర తనిఖీలు

ప్రజాశక్తి-బిట్రగుంట

మండలంలోని తాళ్లూరు, కొత్తూరు, వెస్టన్ కాలనీ, రామస్వామి పాలెం సమీపంలోని ప్రాంతాలలో గత కొంతకాలంగా వన్యప్రాణుల వేట జోరుగా సాగుతున్నట్లు సమాచారం అందుకున్న అటవీశాఖ సిబ్బంది మంగళవారం తెల్లవారు జామున ముమ్మర తనిఖీలు చేపట్టారు. అటవీ ప్రాంతానికి సమీపాన ఉన్న ప్రాంతాలు కావటంతో అధికసంఖ్యలో జింకలు ఈ ప్రదేశాలలో సంచరిస్తుంటాయని, గుర్తుతెలియని వ్యక్తులు అర్ధరాత్రి వేళ ఉచ్చులు ఏర్పాటు చేస్తున్నారని, భారీ లైట్లతో నిర్మానుష్య ప్రాంతాలలో వేట సాగిస్తున్నారని, పక్కా సమాచారం అందుకున్న అటవీశాఖ వారు పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వన్యప్రాణులను వేటాడటం వాటి మరణానికి కారణం అవ్వటం నేరమని వీటికి కఠిన శిక్షలు అమలులో ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో అటవీశాఖ అధికారి సుమన్ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల విలీనాన్ని ఆపాలని వినతి



మర్రిపాడులో...

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలో అక్కడక్కడ కొన్ని ప్రాథమిక పాఠశాలలను హైస్కూల్లో విలీనం చేయడంతో విద్యార్థులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవాజ్ మండల ఉపాధ్యక్షులు ఎస్.డి. రహంతుల్లా అన్నారు. ఈ మేరకు మంగళవారం తహశీల్దారు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడికి ఇంటికి దూరం పెరగడంతో విద్యార్థులు చదువుకునేందుకు ఆసక్తి చూపడం లేదని, కూలి పనులకు వెళ్లే తల్లిదండ్రులు ప్రతిరోజు పిల్లలను పాఠశాలకు తీసుకుని వెళ్లలేరని పాఠశాలల విలీనాన్ని ఆపేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యా విధానంలో మార్పులు తీసుకొచ్చేందుకు గత ప్రభుత్వం 117 జిఒను తీసుకువచ్చిందన్నారు. ఈ జిఒ ప్రాథమిక పాఠశాలలను రెండు ముక్కలుగా చేసిందని, రాష్ట్రవ్యాప్తంగా 12247 పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారాయన్నారు. కూటమి ప్రభుత్వం ఈ జిఒను రద్దు చేయడం శుభపరిణామమని దాని స్థానంలో తీసుకొచ్చిన నూతన ఉత్తర్వులు ఆందోళనకు గురిచేస్తున్నాయన్నారు. నూతన ఉత్తర్వులు ప్రకారం పాఠశాలలను నాలుగు రకాల పాఠశాలల వ్యవస్థగా ఉంటుందని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయని, వాటిలో కొన్ని బేసిక్ పాఠశాలలుగా, మరికొన్ని ఆదర్శ పాఠశాలలుగా ఏర్పాటు చేయనున్నారన్నారు. ఈ ఉత్తర్వుల్లో మాతృభాష మాధ్యమం, ఉర్దూ స్కూల్, ఉర్దూ భాష కనుమరుగయ్యే పరిస్థితి ఉందన్నారు. విద్యార్థి, టీచర్ నిష్పత్తి సెక్షన్ల ఆధారంగా కాకుండా విద్యార్థుల సంఖ్య ఆధారంగా టీచర్ ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. స్థానికంగా ఉన్న స్కూలును యథావిధిగా ఉంచాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బత్తల రత్నయ్య, సీనియర్ నాయకులు మునగాల సూర్యనారాయణ పాల్గొన్నారు.

కోవూరులో...

ప్రజాశక్తి- కోవూరు : ప్రాథమిక విద్యను కూటమి ప్రభుత్వం రెండు ముక్కలుగా విభజించి ప్రాథమిక దశలోనే విద్యార్థులను విద్యకు దూరం చేసే పద్ధతిలోకి నెట్టి వేస్తుందని ఆవాజ్ జిల్లా నాయకులు ఎస్‌కె చాన్‌బాషా తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. ప్రజా సంఘాల నాయకులు ఎస్.కె గండవరపు బుజ్జయ్య, అప్రోజ్, ఎస్‌కె బాబు, శేషయ్య, ఫాతిమా, సర్దార్ అహ్మద్, మాబాషా, సఫీ, ఎజ్దాని, విజయకుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బుచ్చిలో...

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : గత రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ నెంబర్ 117 ను వెంటనే రద్దు చేయాలని, ప్రాథమిక స్కూళ్లను కాపాడాలని ఆవాజ్ మండల కార్యదర్శి షేక్ మునీర్ అహ్మద్ డిమాండ్ చేశారు. పట్టణం సిపిఎం కార్యాలయం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. 117 జీఓను రద్దు చేయాలంటూ తహశీల్దార్ అంబటి వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉర్దూ స్కూళ్లను కాపాడాలని ఉర్దూ స్కూల్లో టీచర్లను నియమించి ఉర్దూ బోధనలను విద్యార్థులకు సక్రమంగా నిర్వహించాలని, స్కూళ్లలో సౌకర్యాలను మెరుగుపరచాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున రావు, ఆవాజ్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ జానీ బాషా, మండల కార్యదర్శి షేక్ మునీర్‌అహ్మద్, నాయకులు షబ్బీర్, మహబూబ్ బాషా, డివైఎఫ్ఐ నాయకులు కొమ్మి శ్రీనివాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఉదయగిరిలో..

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని ప్రాథమిక విద్యను కాపాడుతూ ఉర్దూ స్కూళ్లను యథావిధిగా కొనసాగించాలని తహశీల్దార్ ఎం.సుభద్రకు అవాజ్ కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. సిఐటియు మండల కార్యదర్శి గడ్డం నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఆదర్శ పాఠశాలలుగా మారిన పాఠశాలల విద్యార్థులకు ఎటువంటి నష్టం లేదని, కానీ ప్రాథమిక పాఠశాలలో యథాతథంగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ సభ్యులు ఖాజావలీ, విక్రమ్, ఆలం భాషా, మండల కార్యదర్శి మహమ్మద్ రఫీ, నాయిబ్ రసూల్, సిఐటియు నాయకులు గడ్డం నాగేశ్వర రావు, సిఐటియు, అవాజ్ నాయకులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే అజెండా..

ప్రజాశక్తి-ఉదయగిరి

మాట్లాడుతున్న చెంచలబాబుయాదవ్

ఎంఎల్ఎ కాకర్ల సురేష్, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉదయగిరి అభివృద్ధి అజెండాగా అందరం కలిసి పని చేస్తామని మాజీ జెడ్‌పి చైర్మన్, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పొన్నెబోయిన చెంచలబాబు యాదవ్ తెలిపారు. మంగళవారం స్థానిక చెంచురామయ్య నగర్ ఆయన అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వ వైఫల్యాల వల్ల రాష్ట్రం మాత్రమే కాకుండా నియోజకవర్గం పూర్తిస్థాయిలో వెనకబడిపోయిందని అందుకు ఉదాహరణ చెంచురామయ్య జలాశయమేనని అన్నారు. జలాశయానికి ఉన్న కుడి, ఎడమ కాలువలు పూర్తిగా చెట్లు మొలిచి పారుదలకు అనుకూలంగా లేకుండా పోయాయని 18వేల ఎకరాల పారుదల కలిగిన ఈ ప్రాజెక్టుకు అతిగతి లేకుండా పోయిందని కాకర్ల సురేష్ శాసనసభ్యునిగా ఎన్నికైన తర్వాత ప్రాజెక్టును పరిశీలించి అత్యవసరంగా నివేదికలు తయారు చేసి అధికారులను ఆదేశించి కుడి, ఎడమ కాలువలు మరమ్మతులు చేపించి పారుదలకు అనుకూలంగా మార్చిన ఘనత ఎంఎల్ఎ కాకర్ల సురేష్‌కు దక్కుతుందన్నారు. అంతేకాకుండా బిసి నాయకులు మాజీ శాసనసభ్యులు చెంచు రామయ్య విగ్రహాన్ని కూడా ప్రాజెక్టుపై ఏర్పాటు చేయిస్తానని హామీనిచ్చారన్నారు. టిడిపిలో చిన్న గొప్ప అనే కేడర్ లేదని గ్రూపులు అసలు లేవని గిట్టని వాళ్లు చేసే ప్రచారాలు ఎప్పుడూ ఉంటాయని వాటి వల్ల అభివృద్ధి జరగదని వారు గుర్తించాలని హితవు పలికారు. కాకర్ల సురేష్ ఎంఎల్ఎ అయిన తర్వాత నియోజకవర్గంపై నిధుల వరద కురుస్తుందని, గెలుపొందిన ఆరు నెలల కాలంలోనే పలు రకాల అభివృద్ధి పనుల కోసం రూ.150 కోట్లు మంజూరు చేయించుకున్న ఘనత ఆయనకే దక్కిందన్నారు. నియోజకవర్గానికి మంచి చేద్దామని వచ్చిన మంచి ఎంఎల్ఎగా ఉన్న కాకర్ల సురేష్‌పై అవినీతి మరకలు అంటించాలని ప్రయత్నించడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు. రేషన్ బియ్యం ఆశ చూపి సభ్యత్వాలు చేపిస్తున్నారని కొంతమంది అంటున్నారని అలా అనడానికి నోరెలా వచ్చిందో అర్థం కావడం లేదని తెలిపారు. అధికారం లేని రోజుల్లోనే నియోజకవర్గంలో 22వేల పైచిలుకు సభ్యత్వం కలిగిన పార్టీ టిడిపి అని గుర్తించాలని ఆయన సూచించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత శాసనసభ్యులు కాకర్ల సురేష్ నేతృత్వంలో 97వేల సభ్యత్వం నియోజకవర్గంలో జరిగిందన్నారు. సమావేశంలో మండల అధ్యక్షులు చింతనబోయిన బయన్న, నియోజకవర్గ మైనార్టీ నాయకులు షేక్ రియాజ్, మాజీ సర్పంచ్ కుమ్మెత రమణారెడ్డి, నల్లిపోగు రాజా, చింతనబోయిన బాలకృష్ణ, సంధాని, ఓబులరెడ్డి, వెంకటేశ్వర్లు, వెంగళరావు, కొండయ్య, జల్సా యాదవ్, హరీష్, పాల్గొన్నారు.

ముగిసిన జ్ఞానజ్యోతి ట్రైనింగ్

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని నరసాపురం గ్రామంలో ఉన్న ముంగర వీరరాఘవరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జ్ఞానజ్యోతి ట్రైనింగ్ ముగింపు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఇఒ ఎస్ వి నాయక్ ముఖ్య అతిధులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణలో వెలిగించిన జ్ఞానజ్యోతిని ప్రకాశవంతంగా వెలిగేలా చేయవలసిన బాధ్యత అంగన్‌వాడీ టీచర్లపై ఉందని వ్యాఖ్యానించారు. అంగన్‌వాడీ స్కూళ్లలో ప్రీస్కూల్ పిల్లల సంఖ్యను పెంచి తద్వారా ఎలిమెంటరీ స్కూలు పిల్లల శాతాన్ని పెంచేలా చేయాలని కోరారు. అనంతరం సిడిపిఒ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ అసెస్మెంట్ కార్డు, హబ్ అంగన్‌వాడీ గూర్చి వివరించి, సెక్టారుకు ఒక హబ్ అంగన్‌వాడీ సెలెక్ట్ చేసి అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు ఆదర్శంగా ఉండేలా చూడాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంఇఒ సునీల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, రిసోర్స్ పర్సన్ వెంకటేశ్వర రావు, సూపర్వైజర్స్ సుభరత్నం, మంజుల, తదితరులున్నారు.

జెడ్‌పి వైస్‌చైర్మన్‌ను కలిసిన రూప్‌కుమార్

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శ్రీహరికోట జయలక్ష్మిని మంగళవారం కోవూరు నియోజకవర్గ వైసిపి ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు బిరదవోలు రూప్‌కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైస్‌చైర్మన్ శ్రీహరికోట జయలక్ష్మిని శాలువాతో సత్కరించారు. అనంతరం రాబోవు రోజుల్లో వైసిపి భవిష్యత్తు కార్యచరణ గూర్చి చర్చించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి శ్రీహరికోట ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

జెవివి ఆధ్వర్యంలో డ్యాన్స్ పోటీలు

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రెడ్‌క్రాస్ భవనంలో అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు అధ్యక్షతన డ్యాన్స్ పోటీలు నిర్వహించారు. 25 స్కూల్స్ నుండి గ్రూపు, సోలో డ్యాన్స్‌లలో 120మంది విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన 4వ వార్డు మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వి.సుబ్బా రావు మాట్లాడుతూ ఇటువంటి కళాత్మక నృత్యాల ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ, శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి దోహదం చేస్తాయని తెలియజేశారు. సి.శారద, శ్రీకర్ల.వెంకయ్య, చంద్రశేఖర్, ఉమాశర్మ, న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి.హరినాథ్, కోశాధికారి టి.సుబ్బరామశర్మ, మండవ వెంకటరమణయ్య, మొగిలిశెట్టి జమున పాల్గొన్నారు.

అదనపు జిల్లా జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-కావలి

అదనపు జిల్లా జడ్జీ కోర్టును కావలిలో నూతనంగా ఏర్పాటు చేయించాలని కోరుతూ కావలి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కావలిలోని న్యాయవాదులందరు పట్టణంలో భారీ ప్రదర్శన చేశారు. కావలిలో పెరుగుతున్న కక్షిదారుల సమస్యలు తీరాలంటే అదనపు జిల్లా జడ్జి కోర్టును ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కావలి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సురేంద్రరెడ్డి, కార్యదర్శి ఎం.జయప్రకాష్, న్యాయవాదులు అద్దేపల్లి శేష ప్రసాద్, ఇస్కల సాయిప్రసాద్, జె. శ్రీదేవి, జగన్‌మోహన్‌రావు, సురేష్ కుమార్, వేణు, పి.వి.రమణారెడ్డి, సి.హెచ్.వేణు, తదితరులు పాల్గొన్నారు.

In The Court of The VIII Addl. District Judge : Nellore.
O.S.No. 52 / 2023
Katamreddy Karthik Reddy - Plaintiff
Vs
1. Momidi Sudarsanam
and others - Defendants
Notice to 4th Defendant
Gosala Surendra
S/o **Padmaiah**
R/o D.No.16-11-09, 3rd Street
Harnadhapuram, Nellore City
SPSR Nellore District.
పై నెంబరున వాది మీ మీద పై వారి కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే13-03-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
ఎం.శ్రీనివాసులు రెడ్డి, బి.కాం., బి.ఎల్.,
వాదితరపు అడ్వకేట్, కోవూరు.

In The Court of The VIII Addl. District Judge : Nellore.
I.A.No. 59 / 2023
O.S.No. 52 / 2023
Katamreddy Karthik Reddy
- Plaintiff / Petitioner
Vs
1. Momidi Sudarsanam
and others - Respondents / Defendants
Notice to 4th Respondent / Defendant
Gosala Surendra
S/o **Padmaiah**
R/o D.No.16-11-09, 3rd Street
Harnadhapuram, Nellore City
SPSR Nellore District.
పై నెంబరున పిటిషనరు / వాది మీ మీద పై వారి కోర్టులో ఐ.ఎ.నెం.59/2023 పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే 13-03-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
ఎం.శ్రీనివాసులు రెడ్డి, బి.కాం., బి.ఎల్.,
పిటిషనరు / వాదితరపు అడ్వకేట్, కోవూరు.

In The Court of The IIIrd Addl. District Judge : Nellore.
A.S.No. 9/2021
Jadapalli Ramaiah - Appellant
Vs
1. Grandhi Pedda Venkata Subbaiah
and 8 others - Respondents
Notice
To,
R7. Nagiri Venkata Ramanamma,
W/o **Narasimhulu,**
resident of H. old D.No.24/2/1340,
New Door No.24/6/762, 1st street,
Ramanagar, Dargamitta, Nellore City.
పై నెంబరు గల కేసులో అప్పిలెంట్ **తే18-1-2021ది** న నెల్లూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారు ఓ.ఎస్.నెం.131/2012 మీద తీర్పుపై అప్పీలు దాఖలు చేసియున్నారు. సదరు అప్పీలు లో 7వ రెస్పాండెంట్ అయిన మీకు నోటీసు నిమిత్తం **తే10-03-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
టి.వి.శ్రీనివాస రావు, బి.కాం., బి.ఎల్.,
అప్పిలెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

In The Court of The IIIrd Addl. District Judge : Nellore.
I.A.No. 8/2021
A.S.No. 9/2021
Jadapalli Ramaiah -Petitioner/ Appellant
Vs
1. Grandhi Pedda Venkata Subbaiah
and 8 others - Respondents / Respondents
Notice
To,
R7. Nagiri Venkata Ramanamma
W/o **Narasimhulu,**
resident of H. old D.No.24/2/1340,
New Door No.24/6/762, 1st street,
Ramanagar, Dargamitta, Nellore City.
పై నెంబరు గల పిటిషన్‌లో పిటిషనర్ / అప్పిలెంట్ పిటిషన్ షెడ్యూలు దాఖలా ఆస్థిపై టెంపరరీ ఇంజంక్షన్ కోరుతూ పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్‌లో 7వ రెస్పాండెంట్ అయిన మీకు నోటీసు నిమిత్తం **తేది: 10-03-2025** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
టి.వి.శ్రీనివాస రావు, బి.కాం., బి.ఎల్.,
పిటిషనర్ /అప్పిలెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

కృష్ణపట్నం రోడ్డుపై బల్కర్ల పార్కింగ్..

..పొంచి ఉన్న ప్రమాదం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

రోడ్డుపై పార్కింగ్ చేస్తున్న భారీ (బ ల్కర్లు) వాహనాల వల్ల ఓ వైపు ట్రా ఫిక్ కు తీవ్ర అంతరాయం, మరో వై పు ప్రజల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉన్న వైనం ఇది. వివరాల్లోకి వెళి తే...నెల్లూరు సమీపంలో ఆకుతోట వద్ద ముత్తుకూరు రోడ్డుపై భారీ వాహనాలను (18 టైర్ల బల్కర్లు) పార్కింగ్ చేస్తున్నారు. దాంతో ఈ రోడ్డు పై ప్రయాణం "దినగండం నూరేళ్ల ఆయుష్షు" అన్న చందంగా మారింది. కృష్ణపట్నంలోని ఆదాని పోర్టుకు ప్రతిరోజూ వివిధ రాష్ట్రాల నుంచి బొగ్గు, ఐరన్ ఓర్ తదితర లోడుతో భారీ వాహనాలు వస్తుం టాయి. అ యితే భారీ వాహనాలకు ఈ రోడ్డు ద్వారా వెళ్లేందుకు అనుమతి లేదు. భారీ వాహనాలు నెల్లూరు హైవే మీ దుగా కృష్ణపట్నం పోర్టుకు వెళ్లేందు కు ప్రత్యేక రోడ్డు ఏర్పాటు చేయడం జరిగింది. భారీ వాహనాలు ఆ రోడ్డుపై వెళ్లకుండా అపోలో హా స్పిటల్ సమీపంలో హైవే నుంచి ముత్తుకూరు రోడ్డు వైపు కృష్ణపట్నం పోర్టుకు వెళ్తున్నాయి. కృష్ణప ట్నం పోర్టు నుంచి తిరుగు ప్రయాణంలో ఈ బల్కర్లను పోలీసులు ఆ కుతోట సమీపంలో నిలుపుతున్నా రు. ఈ నేపథ్యంలో ముత్తు కూరు రో డ్డులోని హైవే నుంచి వడ్డిపాలెం వ రకు కొన్ని పర్యాయాలు గుండ్లపాలెం వరకు అంటే సుమారు 2-4 కిలోమీ టర్లు రోడ్డుపై నిలిచిపోతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రతి రోజూ సగానికి పైగా ఆర్ అండ్ బి రోడ్డు అక్రమణకు గురవుతోంది. ఇదేదో ఒకటి రెండు రోజులు అయితే పెద్ద ఇబ్బంది ఉం డదు గానీ ప్రతి రోజూ ఉదయం నుంచి రాత్రి వరకు ఈ ప్రక్రియ ని త్యం కొనసాగుతుండడం గమనా ర్హం. ఈ రోడ్డుపై నెల్లూరు నుంచి కృష్ణపట్నం వరకు ప్రతి రోజూ వేలాదిగా ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు, వ్యాన్లు, ఆర్టీసీ బస్సులు ప్రతి నిత్యం తిరుగుతుంటాయి. బ ల్కర్లు రోడ్డుపై పార్కింగ్ చేస్తుండడం తో ప్రమాదాలు పొంచి వుండడమే కాకుండా ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోంది. భారీ వాహనా లను ఈ రోడ్డుపై పోలీసులు ఎందు కు అనుమతి స్తున్నారు ? తిరుగు ప్ర యాణంలో వాటిని గంటల కొద్ది ఎం దుకు నిలుపుతున్నారు ? అనేవి అ ర్థంగానీ అంశాలు అయ్యాయి. దాం తో ముత్తుకూరు రోడ్డుపై ప్రయాణం అంటేనే వాహనాల చోదకులు, ప్రజ లు హడలెత్తి పోతున్నారు. ఇప్పటి వరకు ఎన్నో ప్రమాదాలు చోటు చేసు కున్న ఘటనలు లేకపోలేదు. ఈ నేపథ్యంలో పోలీసు ఉన్నతాధికారు లు జోక్యం చేసుకొని ముత్తుకూరు రోడ్డు ద్వారా భారీ వాహనాల రాక పోకలకు అడ్డు కట్ట వేసి ప్రమాదాల ను నివారించడంతో పాటు ప్రజలు ప్రాణాలను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వైసిపి పాలనలో సాంఘిక సంక్షేమ హాస్టళ్లు అధ్వానం

ప్రజాశక్తి-కోవూరు: వైసిపి ప్రభుత్వ పాలనలో బాలికలు ఉన్న హాస్టళ్లలో వసతులు కరువు, టాయిలెట్స్ తలుపులు కూడా సరిగ్గా లేని పరిస్థితి అని టిడిపి నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేష్ రెడ్డి అన్నారు. ఈసందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ హాస్టళ్లలో ఉంటున్న పిల్లలు నిత్యం దోమలతో యుద్ధం చేస్తూ అరకొర వసతులతో విద్యను అభ్యసించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో నరకానికి నకలుగా మారాయన్నారు. టిడిపి నాయకత్వంలో కూటమిప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో దుస్థితిని చూసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చలించిపో యారన్నారు. పేద పిల్లలు ఉండే సాంఘిక సంక్షేమ హాస్టల్లోని కనీస సౌకర్యాలు కల్పన మరమ్మతుల కోసం వెంటనే రూ.143 కోట్లను ముఖ్యమంత్రి కేటాయించారన్నారు. దీంతో శిథిలావస్థకు చేరిన ఎస్సి హాస్టళ్ల భవనాలకు మరమ్మతులు చేపట్టడంతో పాటు అధ్యయనంగా ఉన్న హాస్టళ్లలో కనీస సౌకర్యాలు కల్పన యుద్ధ ప్రాతిపదికన జరుగుతుందని తెలిపారు. వైసిపి ప్రభుత్వం బకాయిలు పెట్టిన స్కాలర్షిప్‌లకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 788 కోట్లు విడుదల చేసి పేదవిద్యార్థుల కలను ఆదుకుందని, నాటి వైసిపి ప్రభుత్వం విద్యారంగాన్ని రాజకీయ ప్రయోగశాలగా మార్చి విద్యార్థుల జీవితాలతో ఆడుకుందన్నారు. నేడు టిడిపి ప్రభుత్వం అధికారులకు రాగానే నారా లోకేష్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విద్య వ్యవస్థను గాడిలో పెట్టేందుకు నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ఆర్థికపరమైన ఇబ్బందులున్న నారా లోకేష్ విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, ఉపకార వేతనాలు బకాయిలు చెల్లించారని విద్య వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చేందుకు నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి అనే కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు.

చేజర్ల వెంకటేశ్వరెడ్డి

అధికంగా మందులు వాడొద్దు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

వరిలో విచక్షణారహితంగా క్రిమిసంహారక మందులు వాడొద్దని వ్యవసాయ సహాయ సంచాలకులు ఎ. రాజ్ కుమార్ సూచించారు. మంగళవారం మండలంలోని చిన్నచెరుకూరు, ఇసుక పాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి వివి శిరీష రాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాలలో ఏడిఎ రాజ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విచక్షణారహితంగా క్రిమిసంహారక మందులను వాడవద్దని పేర్కొన్నారు. అవగాహనతో వ్యవసాయ శాఖ సూచనలతో తగిన మోతాదులో వాడాలని సూచించారు. శిరీష రాణి మాట్లాడుతూ ఈ పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు కూడా ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పథకాల ద్వారా రైతు లబ్ధి పొందాలంటే ఈ కేవైసీ తప్పనిసరి అని రైతులకు తెలిపారు. వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, వ్యవసాయ యాంత్రీకరణ మొదలగు పథకాల ద్వారా రైతు లబ్ధి పొందాలంటే రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని సూచించారు. దాంతో రైతులందరూ ఆర్‌ఎస్కే లలో గ్రామ వ్యవసాయ సహాయ కులను కలిసి రిజిస్ట్రేషన్ త్వరితగతిన చేయించుకోవాలని తెలిపారు. వరి కోతలు సమీపిస్తున్న నేపథ్యంలో రైతులు దళారుల వద్ద ధాన్యం తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన అవసరం లేదని చెప్పారు. పుట్టికి రూ19720 గ్రేడ్ ఏ ధాన్యానికి ప్రభుత్వ మద్దతు ధర కల్పించిందని రైతులకు తెలిపారు. 17 శాతం తేమతో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఆర్‌ఎస్కే ల ద్వారా ధాన్యం కొనుగోలుకు అవకాశం ఉందని వ్యవసాయా ధికారులు రైతులకు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఎస్.డి. షర్మిల, శివకుమార్ ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శిరీష రాణి

ఉద్యోగ దాతలుగా విద్యార్థులు మారాలి

ప్రజాశక్తి-కోవూరు

ఇంజినీరింగ్ విద్యార్థులు కేవలం ఉద్యోగ అన్వేషకులుగా కాకుండా ఉద్యోగ దాతలుగా మార్చే దిశగా వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్న గీతాంజలి యాజమాన్యం ప్రత్యేకంగా అభినంది స్తున్నామని శ్రీ కష్ణ దేవరాయ యూనివర్సిటీ సిఇఒ డాక్టర్ సి. చంద్రమౌళి పేర్కొన్నారు. కోవూరు మండలం, గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో ఐటీసీ ఆడా నిపుణుల ప్రసంగం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సొంత పరిశ్రమలను స్థాపించడానికి కావాల్సిన మెలకువలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా ఓటింగ్‌కు అవసరమైన ముఖ్యాంశాలపై విద్యార్థులు మరింత అవగాహన చేసుకుని పారిశ్రామిక వేత్తలుగా తయారు కావాలన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ తమ కళాశాలలో స్టార్ అప్ కల్చర్ను పెంపొందిం చేం దుకు ఒక ఉత్తమ పారిశ్రామిక పర్యావ రణాన్ని అందిస్తున్నా మన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ కె. శ్రవణ్ కుమార్ రెడ్డి, డీన్ ఆఫ్ ఐఐసీసీ డాక్టర్ పి చక్రపాణి, విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉర్దూ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-కోవూరు +కోవూరు మండలం, పడుగుపాడు పంచాయతీ నేతాజీనగర్లో ఉన్న మండల పరిషత్ ఉర్దూ పాఠశాలను మంగళవారం ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి షేక్. ఖాజా మొ హిద్దీన్ ఆకస్మికంగా పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల రికార్డులను, విద్యార్థుల సామర్థ్యాలను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎ-4 పరీక్షలకు సంబంధించి సిలబస్‌ను సకాలంలో పూర్తి చేసి పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని సూచించారు. ఉర్దూ పాఠశాలలకు మంచి భవిష్యత్తు ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకుని దాని అభివృద్ధికి సమిష్టి కృషి చేయాలని సూచించారు. ఈ పాఠశాలలో హాజరైన విద్యార్థులందరూ మధ్యాహ్న భోజనం చేయడం పట్ల ప్రధానోపాధ్యాయురాలు షేక్. జాబిన్ ను అభినందించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.

అంగన్‌వాడీ టీచర్స్‌కు ట్రైనింగ్

ప్రజాశక్తి-కలిగిరి: మండలంలో 6రోజుల ఎఫ్ఎల్ఎన్- జ్ఞాన జ్యోతి -120 డేస్ - అంగన్‌వాడీ టీచర్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల కలిగిరిలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలిగిరి మండల విద్యాశాఖ అధికారులు గోళ్ల సురేష్, రమేష్ పాల్గొన్నారు.ఈ 6రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొక్కలు నాటించారు.

ఆరవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి-కలిగిరి :మండల పరిధిలోనే ఏపీ మోడల్ స్కూల్‌లో 2025-26 విద్యాసంవత్సరానికి అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తు కోరుతున్నట్లు ప్రిన్సిపల్ శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ దరఖాస్తు ఈనెల 24నుంచి మార్చి 31వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు ప్రవేశ పరీక్ష రుసుము ఎస్సీ ఎస్టీ లకు 75 రూపాయలు ఓ సి బి సి లకు 150 రూపాయలు చెల్లించి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 20న ఏపీ మోడల్ స్కూల్‌లో జరుగును మిగతా వివరాలకు ఈ క్రింది నెంబరును సంప్రదించండి.

రైతులకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

ప్రజాశక్తి-కలిగిరి: రైతులు తప్పనిసరిగా 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందాలని మండల వ్యవసాయ అధికారి ముసునూరు సురేష్ బాబు సూచించారు. మండలంలోని వెలగపాడు రైతు సేవా కేంద్రంలో రైతుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను మంగళవారం పరిశీలించారు. ప్రతి రైతు ఆధార్ కార్డ్, పొలం పాస్‌పుస్తకం, ఆధార్ కార్డుకు లింక్ అయిన ఫోన్ తో రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బందిని సంప్రదించి 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందాలన్నారు. పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, వ్యవసాయ శాఖ ద్వారా అందజేస్తున్న ఇతర సంక్షేమ పథకాలు పొందేందుకు 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య అవసరమన్నారు. రైతులు తప్పనిసరిగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వీఏఏ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దోమలను నిర్మూలించండి

ప్రజాశక్తి-కోవూరు: జిల్లాలోని ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాల గీతాంజలి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో కళాశాల సమీపంలోని గంగవరం గ్రామంలో దోమల నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టినట్లు కళా శాల డీన్ ఆఫ్ స్టూడెంట్స్ అఫైర్స్ అడ్మిషన్స్ అడ్మినిస్ట్రేషన్ టి.ఎన్.వి ఎల్.ఎన్. కుమార్ మంగళవారం తెలియజేశారు. కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం కార్యక్రమం అధికారి వై.మురళీకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ గంగవరం గ్రామంలోని అన్ని వీధులు, కాలనీలు ఫాగింగ్ యంత్రం ద్వారా దోమల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలియ జేశారు. కళాశాల క్యాంపస్ మేనేజర్ వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఎన్.ఎస్ఎస్ కార్యకర్తలు సహ కారం అందించారు.

కొడవలూరులో పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి-కొడవలూరు: ఈనెల 28వ తేదీ రైతు విశిష్ట సంఖ్య నమోదుకు చివరి తేదీ 28 అని కోవూరు సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత చెప్పారు. ఆమె మంగళవారం మండలంలోని కమ్మ పాలెం, రేగడి చెలిక గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సొంత పొలం ఉన్న ప్రతి రైతూ సంబంధిత రైతు సేవ కేంద్రంలో విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలని తెలిపారు. విశిష్ట సంఖ్య అవశ్యకతను రైతులకు వివరించారు. రైతులందరూ పంట నమోదుకు సంబంధించి నటువంటి ఉపయోగం వచ్చిన పూర్తి చేసుకోవాలని పూర్తయినటు వంటి పంట నమోదు వివరాలను మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్ముకొనుటకు వీలుంటుందని తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మి, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు ఓ .సుజిత, డి నవీన్ కుమార్ పాల్గొన్నారు.